జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 28 జూలై 2026 | సంపుటి : 17 | సంచిక :03 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967,

# హైదరాబాదులో అడ్వాన్స్‌డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్సిట్యూషన్ ప్రారంభం



భారతదేశంలో గాయాల మానడం,కాళ్ల రక్షణ విభాగంలో ఒక కీలకమైన ఘట్టం నమోదైంది. భారత్‌లోనే మొట్టమొదటి అడ్వాన్స్‌డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్సిట్యూషన్ ను హైదరాబాద్‌లోని మూసారాంబాగ్‌లో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.హ్యాపీ ఫీట్ అనే ప్రజా అవగాహన క్యాంపెయిన్ కూడా ఆరంభమైంది. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ ఊండ్ సర్జన్ క్లినిక్స్ ఛైర్మన్, ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ (తెలంగాణ చాప్టర్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఎంతో నిర్లక్ష్యానికి గురవుతున్న అధునాతన పాద సంరక్షణ,కాళ్ల పరిరక్షణ రంగంలో పునరుద్ధరణ, పునరుజ్జీవనం, పునరుత్పత్తి లక్ష్యంగా ఇది పని చేయనుందన్నారు.

# 641 జీవో ను వెంటనే రద్దు చేయాలి

షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

డంపింగ్ యార్డ్ రద్దు చేయకపోతే ఆమరన నిరాహార దీక్షకు సిద్ధం.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.

ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాం.

జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్



# ఓటరు జాబితాపై ఇంటింటికీ వెళ్లండి



ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్ సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ బీఎల్ఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్, గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్ఏల సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్ పాల్గొని వారు మాట్లాడుతూ.. ప్రతి బీఎల్ఏ తనకు కేటాయించిన పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, పేర్లలో తప్పులు సవరించడం, చిరునామా మార్పులు నమోదు చేయించడం, కొత్త ఓటర్ల పేర్లు చేర్చడం, మరణించిన వారి పేర్లు తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులను సకాలంలో సమర్పించేలా సహకరించాలని కోరారు. గ్రామాలు, వార్డులు, బూత్‌ల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు



# లీకుల వెనుక లింకేంటి?

ర్యాంకులు వస్తున్న వాళ్లఅకడమిక్ నేపథ్యం ఏమిటి?

మెటీరియల్, ఆన్‌లైన్‌వ్యవహారంపై కూడా ఆరా

అన్ని వివరాలతో నివేదిక ఇవ్వాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం



హైదరాబాద్

: ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టింది. ఆ కేంద్రాల సమగ్ర వివరాలు సేకరిస్తోంది. రాష్ట్రాల నుంచీ నివేదికలు కోరింది. ముఖ్యంగా నీట్, జేఈఈ కోచింగ్ కేంద్రాలపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించింది. నీట్ పేపర్ లీక్ వ్యవహారం జాతీయ స్థాయిలో కుదిపేయడంతో లీక్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ మొదలు పెట్టాయి. ఈ క్రమంలో కోచింగ్ కేంద్రాల పాత్ర ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిఘా వర్గాలు ఇచ్చిన ఈ సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మూలాల్లోకి వెళ్లి దర్యాప్తు చేయాలని భావిస్తునట్టు తెలుస్తోంది. కేంద్రం కోరిన వివరాల సేకరణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్రానికి చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక సమాచారం సేకరించామని, మరింత లోతుగా వివరాలు రాబట్టే ప్రయత్నంలో ఉన్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా 7 కోట్లకుపైగా విద్యార్థులు ఏదో రకమైన కోచింగ్ తీసుకుంటున్నారు. ఇందులో ఒకటవ తరగతి నుంచి పోస్టు––గ్రాడ్యుయేషన్, నీట్, జేఈఈ వంటి ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షలకు కోచింగ్ తీసుకునే వాళ్లున్నారు. కొన్ని సంస్థలు ఆన్‌లైన్‌లో, మరికొన్ని ఆఫ్‌లైన్‌లో కోచింగ్ వ్యాపారం చేస్తున్నాయి. వీటి వ్యాపారం రూ. 62 వేల కోట్ల వరకూ ఉంటుందని కేంద్రం జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. మరో రెండేళ్లలో ఈ వ్యాపార సామ్రాజ్యం రెండింతలు పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా పలు రాష్ట్రాల బోర్డ్ పరీక్షలకు, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ కేంద్రాలే కీలకం. వీటితో పాటు వృత్తిపరమైన సీఏ, సీఎస్, క్యాట్, గేట్‌కూ కోచింగ్ షరామామూలే. యూపీఎస్సీ, రైల్వే, బ్యాకింగ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు కోచింగ్ కేంద్రాలే శరణ్యం. ఈ నేపథ్యంలో కోచింగ్ కేంద్రాల మధ్య విపరీతమైన పోటీ వాతావరణం నెలకొంటోంది. కోచింగ్ కేంద్రాలకు విద్యార్థుల ర్యాంకులే పెద్ద ప్రచార సాధనం. ఈ పబ్లిసిటీ కోసం అవి ఎంత దూరమైనా వెళ్తున్నాయనేది నిఘా వర్గాల సమాచారం. ఈ క్రమంలో పరీక్ష విధానంలో కీలక భూమిక పోషిస్తున్న ప్రభుత్వ సంస్థల్లోని వారిని లోబర్చుకుంటున్నాయి. వారి ద్వారానే పేపర్ లీక్‌లకు తెర తీస్తున్నాయి. ఇండియాటుడే గత ఏడాది నిర్వహించిన సర్వే ప్రకారం 2019 నుంచి 2024 వరకూ 19 రాష్ట్రాల్లో 65 ప్రధాన పరీక్షల్లో పేపర్ లీక్ అయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రతి ఘటన వెనుక కోచింగ్ కేంద్రాల ప్రమేయం ఉన్నట్టు దర్యాప్తు సంస్థలు ప్రాథమికంగా నిర్ధారించాయి. పూర్తి స్థాయి విచారణలో మాత్రం సాక్ష్యాలను తారుమారు చేయడంలో, కీలక సాక్ష్యాలు దర్యాప్తు సంస్థల చేతికి అందకుండా చేయడంలో కోచింగ్ కేంద్రాలు విజయం సాధిస్తున్నాయి.ఫలితంగానే దర్యాప్తు ముందుకు కదలడం లేదు.

# హైదరాబాదులో అడ్వాన్స్డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్సిట్యూషన్ ప్రారంభం

## హ్యాపీ ఫీట్ ప్రజా అవగాహన ఉద్యమం కూడా...



భారతదేశంలో గాయాల మానడం,కాళ్ల రక్షణ విభాగంలో ఒక కీలకమైన ఘట్టం నమోదైంది. భారత్‌లోనే మొట్టమొదటి అడ్వాన్స్డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్సిట్యూషన్ ను హైదరాబాద్‌లోని మూసారాంబాగ్‌లో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.హ్యాపీ ఫీట్ అనే ప్రజా అవగాహన క్యాంపెయిన్ కూడా ఆరంభమైంది. ఈ సందర్భంగా అడ్వాన్స్డ్ ఊండ్ సర్జన్ క్లినిక్స్ ఛైర్మన్, ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ (తెలంగాణ చాప్టర్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి మాట్లాడుతూ.. వైద్య రంగంలో ఎంతో నిర్లక్ష్యానికి గురవుతున్న అధునాతన పాద సంరక్షణ,కాళ్ల పరిరక్షణ రంగంలో పునరుద్ధరణ, పునరుజ్జీవనం, పునరుత్పత్తి లక్ష్యంగా ఇది పని చేయనుందన్నారు.మా క్లినిక్‌కి వచ్చే ప్రతి రోగి కేవలం ఒక గాయంతో మాత్రమే రారన్నారు. వారి ఆశలు, బాధ్యతలు,స్వతంత్రంగా జీవించాలనే కోరికతో వస్తారన్నారు. ఒక అవయవాన్ని కాపాడటం అంటే కేవలం శరీరాకృతిని నిలబెట్టడం మాత్రమే కాదన్నారు.అది వారి కదలికను, ఆత్మగౌరవాన్ని,జీవిత నాణ్యతను కాపాడటం అన్నారు.అడ్వాన్స్డ్ ఊండ్ హీలింగ్ క్లినిక్స్ గాయాల చికిత్సలో ఆవిష్కరణలు, మానవత్వం, నైపుణ్యాల పట్ల మాకున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజారోగ్యంలో అలసత్వానికి గురవుతున్న అంశాలలో ఒకటైన పాద సంరక్షణపై అవగాహన పెంచేందుకు 'హ్యాపీ ఫీట్' ప్రచారం కృషి చేస్తుందన్నారు.ఇందులో భాగంగా దయాబెటిక్ ఫుట్ ముందస్తు పరీక్షలు, ఫుట్ అల్సర్ల నివారణ,రోజువారీ పాద సంరక్షణ పద్ధతులు, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం, తగిన సమయంలో వైద్యం అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు.కాళ్లకు తీవ్ర ప్రమాదం వాటిల్లే ముందే హెచ్చరిక సంకేతాలను గుర్తించేలా ప్రజలను చైతన్యవంతం చేయడం, తద్వారా నివారించదగిన వైకల్యాలను తగ్గించి, ముందస్తు ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.ముందస్తు పాద సంరక్షణ, పాద సంబంధిత సమస్యలను ప్రారంభంలోనే గుర్తించడం సరైన సమయంలో వైద్యం అందించడం ద్వారా అవసరం లేని కాళ్ల తొలగింపులను తగ్గించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశం. ఏడబ్ల్యుహెచ్ క్లినిక్స్ అధునాతన గాయాల చికిత్స, కాళ్ల రక్షణ, రీజెనరేటివ్ మెడిసిన్, ప్రివెంటివ్ పోడియాట్రీ విభాగాలలో సమగ్ర వైద్య సేవలను అందించే ఒక ప్రత్యేక వైద్య కేంద్రం. దయాబెటిక్ ఫుట్, దీర్ఘకాలికంగా మానని గాయాలు, కాలిన గాయాలు, ప్రమాదకరమైన దెబ్బలు, కాళ్లను తొలగించే ప్రమాదం ఉన్న ఇతర సమస్యలతో బాధపడుతున్న రోగులకు చికిత్స అందించడానికి ఈ సంస్థ ప్రత్యేక సర్జికల్ నైపుణ్యాన్ని, అత్యాధునిక సాంకేతికతను, బహుళ విభాగాల క్లినికల్ సంరక్షణను మేళవిస్తుంది. గాయాలను నిర్లక్ష్యం చేయడం, మధుమేహ పాద సమస్యల వల్ల భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోగులు తమ కాళ్లను కోల్పోతున్నారు. అయితే, ముందస్తుగా వ్యాధిని గుర్తించడం, చికిత్సలు అందించడం, సమన్వయంతో కూడిన వివిధ విభాగాల వైద్య రక్షణ ద్వారా ఈ అవచ్ఛేదనాల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ కాపాడవచ్చు.ఏడబ్ల్యుహెచ్ క్లినిక్స్ అధునాతన లింబ్ సాల్వేజ్ (కాళ్ల రక్షణ), దయాబెటిక్ ఫుట్ మేనేజ్‌మెంట్, మానని సంక్లిష్ట గాయాల చికిత్స, కాలిన గాయాల పునర్నిర్మాణం, తీవ్ర గాయాల వల్ల ఏర్పడే పుండ్లు, బెడ్ సోర్స్ (పడుకునే ఉండటం వల్ల వచ్చే పుండ్లు) వంటి ప్రెజర్ గాయాలు, వీనస్, ఆర్టీరియల్ అల్సర్లు, శస్త్రచికిత్స తర్వాతి గాయాల కాంప్లికేషన్లు, ఆస్టియోమైలిటిస్ (ఎముక ఇన్ఫెక్షన్), సంక్లిష్టమైన కాళ్ల ఇన్ఫెక్షన్లు, రీజెనరేటివ్ మెడిసిన్, ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా, థెరపీ, స్టెమ్ సెల్ చికిత్సలు, అడ్వాన్స్డ్ బయోలాజికల్ ఊండ్ కేర్, సర్జికల్ డిబ్రైడ్‌మెంట్, స్కిన్ గ్రాఫ్టింగ్, రీకన్‌స్ట్రక్టివ్ విధానాలతో సహా అనేక రకాల ప్రత్యేక వైద్య సేవలను అందిస్తుంది. ఈ సంస్థ హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ, నెగెటివ్ ప్రెజర్ ఊండ్ థెరపీ, అధునాతన డ్రెస్సింగ్ సాంకేతికతలు, ఫుట్ ప్రెజర్ అండ్ గేట్ అనాలిసిస్ (పాదాల ఒత్తిడి, నడక విశ్లేషణ), ముందస్తు పాద సంరక్షణ సేవలు (ప్రివెంటివ్ పోడియాట్రీ), పునరావాసం,ఫంక్షనల్ రికవరీ ప్రోగ్రామ్‌ల వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంది. ఇది అధునాతన గాయాల మానడం, కాళ్ల పరిరక్షణకు ప్రత్యేకంగా అంకితమైన దేశంలోని అత్యంత సమగ్రమైన కేంద్రాలలో ఒకటిగా నిలుస్తుంది.

# ఆర్ఆర్ జ్యువెలర్స్ 16 సంవత్సరాల శ్రేష్ఠత

**2026 ఫెస్టివల్ కలెక్షన్‌ను విడుదల చేసింది**
**16 సంవత్సరాల శాశ్వతమైన సొబగులకు ఆర్.ఆర్. జ్యువెలర్స్ తమ 2026 ఫెస్టివల్ కలెక్షన్‌ను పరిచయం**




**శేరిలింగంపల్లి,జూలై 27 (ప్రజాజ్యోతి):** ఆర్.ఆర్. జ్యువెలర్స్ తన 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 ఫెస్టివల్ కలెక్షన్‌ను ఘనంగా ఆవిష్కరించి ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది.ఈ చిరస్మరణీయ కార్యక్రమానికి వినియోగదారులు, శ్రేయోభిలాషులు, ఆభరణాల ప్రియులు హాజరయ్యారు. డిజైనర్ బంగారు ఆభరణాలను సరసమైన ధరలకు,అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే దార్శనికతతో 2007లో రాధా ఘంటసాల కొండాపూర్‌లోని తన ఇంటి నుంచే ఈ బ్రాండ్‌ను స్థాపించారు. ఇంటి నుంచి ఒక చిన్న వ్యాపారంగా ప్రారంభమైన ఇది, త్వరలోనే నైపుణ్యం, నూతన ఆవిష్కరణలు, వినియోగదారులతో శాశ్వత సంబంధాలపై నిర్మించబడిన ఒక వర్ధమాన ఆభరణాల బ్రాండ్‌గా రూపాంతరం చెందింది.కొత్తగా ప్రారంభించబడిన 2026 ఫెస్టివల్ కలెక్షన్, భారతదేశ పండుగల వైభవానికి మరింత శోభను చేకూర్చేలా ఆలోచనాత్మకంగా రూపొందించబడిన బంగారం, వజ్రాలు మరియు విలువైన రత్నాల ఆభరణాల అత్యద్భుతమైన శ్రేణిని ప్రదర్శిస్తుంది. సాంప్రదాయ కళాత్మకతను సమకాలీన సౌందర్యంతో మేళవించి, ఈ కలెక్షన్ భారతీయ ఆభరణాల హస్తకళ యొక్క గొప్ప వారసత్వాన్ని కాపాడుతూనే ఆధునిక వినియోగదారుల అవసరాలను తీరుస్తుంది.అందమైన ఆభరణాలు ఒక అర్థవంతమైన పెట్టుబడి కూడా కావాలనేదే ఆర్.ఆర్. జ్యువెలర్స్ వారి తత్వానికి మూల ఆధారం. దీర్ఘకాలిక విలువ లేని నకిలీ ఆభరణాలపై అంతే మొత్తాన్ని ఖర్చు పెట్టే బదులు, అసలు బంగారంలో పెట్టుబడి పెట్టేలా వినియోగదారులను ప్రోత్సహిస్తూ, తేలికైన, సరసమైన బంగారు ఆభరణాలను రూపొందించడంపై ఈ బ్రాండ్ నిరంతరం దృష్టి సారిస్తోంది.ఈ బ్రాండ్ ప్రస్థానం అనేక విశేషమైన మైలురాళ్లతో నిండి ఉంది. తన ప్రయాణంలో, ఆర్.ఆర్. జ్యువెలర్స్ 1.25 లక్షలకు పైగా ఆభరణాలను పునఃరూపకల్పన చేసింది, 25 దేశాలలో 80,000 మందికి పైగా వినియోగదారులకు సేవలు అందించింది మరియు బలమైన కస్టమర్ సమీక్షల మద్దతుతో అద్భుతమైన ఖ్యాతిని సంపాదించింది. దీని ప్రజాదరణ పొందిన బంగారు పొదుపు పథకాలు, వినియోగదారులకు క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పించి, కుటుంబాలకు బంగారు యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి తెచ్చాయి.గత పదహారు సంవత్సరాలుగా, ఆర్.ఆర్. జ్యువెలర్స్ తేలికైన, క్లిష్టమైన, ధరించడానికి సిద్ధంగా ఉండే బంగారు ఆభరణాల తయారీలో ఒక మార్గదర్శిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. తద్వారా, వినియోగదారులు రోజువారీ బంగారు ఆభరణాలను చూసే విధానాన్ని ఇది పునర్నిర్వచించింది. ఆభరణాల ట్రెండ్‌లలో ఎల్లప్పుడూ ముందుండటంలో ప్రసిద్ధి చెందిన ఈ బ్రాండ్, ప్రతి మూడు వారాలకు ఒకసారి కొత్త కలెక్షన్‌లను పరిచయం చేస్తుంది. దీనివల్ల వినియోగదారులకు ఎల్లప్పుడూ సరికొత్త డిజైన్‌లు అందుబాటులో ఉంటాయి.

# 641 జీవో ను వెంటనే రద్దు చేయాలి.

**షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**డంపింగ్ యార్డ్ రద్దు చేయకపోతే ఆమరన నిరాహార దీక్షకు సిద్ధం.**
**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.**
**ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాం.**
**జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్**




కొత్తూర్ జులై 27 (ప్రజా జ్యోతి)
సిద్ధపూర్ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన 641 జీవోను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం సోమవారం సిద్దాపూర్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని, పచ్చని పంట పొలాల మధ్య చెత్త కంపును ఏర్పాటు సబబు కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ తో భూగర్భ జలాలు సర్వనాశనం అయితాయని చెప్పారు. అనంతరం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ జీవోను వెంటనే రద్దు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతానని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై గొలుసు గట్టు చెరువుల ద్వారా ఉస్మాన్ సాగర్ కలుషితమై నగరవాసులు రోగాల బారిన పడతారని భయాందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కావాలని అడిగితే చెంత కంపునూ తెస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించమంటే డంపింగ్ యార్డ్ ను మా నెత్తిన గుదిబండగా మోపుతున్నారని వాపోయారు. రాజకీయాలు చేయడానికి మేము రాలేదని డంపింగ్ యార్డ్ వాళ్ళ జరిగే నష్టాలు మాత్రమే చెప్పేందుకు వచ్చామని అన్నారు. జెయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ... ఉమ్మడి కార్యాచరణతో దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ పోరాడుతామని అన్నారు. డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరువాడా తండాలు ఏకం కావాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రాదు రానివ్వమని చెప్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జీవో నెంబర్ 641 ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే విడుదల చేసిందని చెప్పారు. మనమంతా మేల్కొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పినపాక ప్రభాకర్, షాద్ నగర్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,అబ్దుల్ రబ్ జామి,రాజా వరప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మెండే కృష్ణ యాదవ్,జిల్లెల్ల వెంకట్ రెడ్డి, జెట్ట కుమార్,మామిళ్ళ విట్టల్,కోస్గి శ్రీనివాస్,డోలి రవీందర్, వెంకట్ రాం రెడ్డి,గోవింద్ అశోక్,ప్రతాప్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,దన్నాడ జంగయ్య,కడల శ్రీశైలం, రాందాస్ నాయక్,బిచ్య నాయక్,బ్యాగరి సత్తయ్య,లక్ష్మణ్ నాయక్, పెంటనోళ్ల యాదగిరి,శివకుమార్,వడ్డే బాలయ్య,రెడ్యానాయక్, శ్రీధర్ చారీ,నగేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్



**హైదరాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి)** : హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ 2026-27 తొలి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో రూ.13,747 కోట్ల ఆదాయం, రూ.8,074 కోట్ల ఎబిట్డా, రూ.5,469 కోట్ల నికర లాభం నమోదు చేసిందని సంస్థ ప్రతినిధులు రుణ్ మిశ్రా, అమిత్ గుప్తాలు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 145 శాతం, ఆదాయం 77 శాతం పెరిగాయన్నారు. వరుసగా ఐదో ఏడాది తొలి త్రైమాసికంలో అత్యధికంగా 268 కిలోటన్నుల గనుల లోహ ఉత్పత్తి సాధించగా, టన్నుకు 851 డాలర్ల అత్యల్ప జింక్ ఉత్పత్తి వ్యయాన్ని నమోదు చేసిందన్నారు. కంపెనీ ఒక్కో షేరుకు రూ.11 తొలి మధ్యంతర డివిడెండ్ ప్రకటించిందని తెలిపారు. సంస్థ డైరెక్టర్ల బోర్డు అమరేందు ప్రకాశ్ ను ఆగస్టు 1 నుంచి సీఈఓ, పూర్తి కాల డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపారు.

# ఎల్.పీ.ఎల్-26కు భారత స్టార్ క్రికెటర్ల మెరుగు

**హైదరాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి)** : శ్రీలంకలో జరుగుతున్న లంక ప్రీమియర్ లీగ్(ఎల్పీఎల్) 2026కు భారత క్రికెటర్లు విజయ్ శంకర్, పీయూష్ చావ్లా చేరడంతో టోర్నమెంట్‌కు మరింత అంతర్జాతీయ ఆకర్షణ లభించిందని ఎల్పీఎల్ టోర్నమెంట్ డైరెక్టర్ సమంత దొడన్‌వెలా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీజీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనిల్ మోహన్ తోకలసి వారు మాట్లాడుతూ విజయ్ శంకర్ క్యాండీ రాయల్స్ తరఫున, పీయూష్ చావ్లా జాఫ్నా కింగ్స్ జట్టు తరఫున బరిలోకి దిగుతున్నట్లు చెప్పారు. ఈ ఇద్దరు అనుభవజ్ఞులైన భారత ఆటగాళ్ల భాగస్వామ్యం శ్రీలంక యువ క్రికెటర్ల అభివృద్ధికి దోహదపడటంతో పాటు, 'భారత్-శ్రీలంక' క్రికెట్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత ఆటగాళ్ల రాక ఎల్పీఎల్‌కు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అన్నారు. వారి భాగస్వామ్యం టోర్నమెంట్ నాణ్యతను మరింత పెంచడంతో పాటు, శ్రీలంక క్రికెట్ అభివృద్ధికి దోహదపడే పోటీ వేదికగా ఎల్పీఎల్‌ను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

# గుట్ట ప్రభుత్వ పాఠశాలకు రక్షణ చర్యలు చెప్పటండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

**కుత్బుల్లాపూర్ జులై 27(ప్రజా జ్యోతి )** నేడు ప్రజావాణి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట మరియు గాజుల రామారావు డివిజన్ సమస్యలపైన అధికారులను కలిసి రోడ్డు అక్రమ పార్కింగ్ మరియు ప్రభుత్వ పాఠశాల రక్షణ కొరకు చర్యలు చేపట్టాలని ఈ ఈ గోవర్ధన్ మరియు బద్రి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం జరిగిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్



జగద్గిరిగుట్టలో రోడ్డు ఆక్రమణలు ఫుట్పాత్ నిర్మాణం మరియు గాజులరామారం డివిజన్లోని రోడ్డు బాగు కొరకు వినతి పత్రం ఇస్తే ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా స్పందించకపోతే ప్రజావాణి ఎందుకని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ చిన్నగా ఉండడం వల్ల రాత్రి సమయంలో సెలవు దినాల్లో ఆకతాయిలు వచ్చి పాఠశాల వాతావరణాన్ని చెడగొడుతున్నారని కావున ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని కోరడం జరిగింది. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథరావు రాములు యువజన సంఘం నాయకులు కీర్తి ప్రవీణ్ మరియు ఇమామ్ జంబులు పాల్గొన్నారు

# ఫీజు బకాయి -- బీజేపీ లడాయి



**కుత్బుల్లాపూర్ జూలై 27(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగదీప్ గౌడ్ , రావుల పృథ్వీ , మంజునాథ్ కలిసి వివిధ కళాశాలల్లోని విద్యార్థులను కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి రావాల్సిన స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో అందకపోవడం వల్ల వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ కీలక అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ--బీజేవైఎం విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తోందని వారికి వివరించారు. విద్యార్థుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం బీజేపీ--బీజేవైఎం చేస్తున్న పోరాటానికి ప్రతి విద్యార్థి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు కోసంబకాయిల విడుదల కోసం... విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం! ఫీజు బకాయి -- బీజేపీ లడాయి!

# పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

**జిల్లేడు చౌదరిగూడెం మండల కాంగ్రెస్ కమిటీ ఎంపిక ప్రక్రియ విజయవంతం**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు కమిటీ ఎంపిక**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్**

**నందిగామ జూలై 27 ( ప్రజా జ్యోతి )** షాద్‌నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు జిల్లేడు చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎంపిక ప్రక్రియ సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాలూకా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం లక్ష్యంగా మండల కమిటీ ఎంపిక ప్రక్రియను చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సెల్ కోఆర్డినేటర్, తాలూకా సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్, మండల మాజీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, తాలూకా మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఎంపీపీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి: రఘునాయక్**

ఈ సందర్భంగా తాలూకా సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ రఘునాయక్ మాట్లాడుతూ.. మండల కమిటీ ఏర్పాటుతో గ్రామ, వార్డు స్థాయి కమిటీల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అన్నారు. పార్టీ కార్యక్రమాలు అణగారిన వర్గాలు, ప్రతి గడపకు చేరేలా కృషి చేయవచ్చని తెలిపారు. స్థానిక యువత, సీనియర్ కార్యకర్తలకు పార్టీలో తగిన బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, భవిష్యత్తులో ఇది పార్టీకి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కమిటీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.
మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, ఎన్నికల సమయంలో ఓటర్లను చైతన్యపరచడంతో పాటు పార్టీ విజయానికి పకడ్బందీ వ్యూహాలను అమలు చేయవచ్చని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్రమపద్ధతిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**సమిష్టి నిర్ణయాలతో పార్టీకి బలం: బాలరాజు**



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ.. కమిటీలోని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను గౌరవిస్తూ సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే సమయంలో, పార్టీ బాధ్యతలు నిర్వహించే క్రమంలో నాయకులు ప్రజలకు, కార్యకర్తలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. మండల కమిటీ ఏర్పాటులో అన్ని వర్గాలకు, కులాలు, మతాలకు, యువతకు, మహిళలకు సముచిత ప్రాధాన్యం కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అందరిదీ అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. నూతన మండల కమిటీ ఎంపికతో జిల్లేడు చౌదరిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా మారుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నూతన కమిటీ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు..

# శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం




**శేరిలింగంపల్లి,జూలై 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి,వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నరు. పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రజల సమస్యలను సమర్థవంతంగా,వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే మా లక్ష్యమని ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టం చేస్తున్నామని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు.

# చేవెళ్ల మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎం. శౌరీలు ఏకగ్రీవ ఎన్నిక
- దైవ సేవకుల సంక్షేమంతో పాటు పేదలకు అండగా నిలుస్తాం



**చేవెళ్ల, జూలై 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫెలోషిప్ అధ్యక్షుడిగా ఎం. శౌరీలు, ఉపాధ్యక్షుడిగా ఈ. ప్రభాకర్, కార్యదర్శిగా టీ. ఆసాపు, సహాయ కార్యదర్శిగా డి. జాన్, కోశాధికారిగా వి. దానియేలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు ఎం. శౌరీలు మాట్లాడుతూ.. చేవెళ్ల మండలంలోని దైవ సేవకుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు పేదలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పాస్టర్స్ ఫెలోషిప్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులందరి సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. సలహాదారులుగా యోబు (యాదయ్య), లచ్చపతి, వెంకటేష్ (ఎలీషా), కె. కృష్ణలను నియమించగా, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జే. గోపీ, ఎం. మహేందర్, శ్రీనివాస్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ పెద్దలు ఆసాపు, అబ్రహం, సంజీవరావు, ఎం.ఎం. సామ్యూల్, జీ. సామ్యూల్, జేమ్స్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# బాలానగర్‌లో ఘనంగా "ది న్యూ బ్రెజ్జా -- ఎస్‌యూవీలకు చక్రవర్తి" ఆవిష్కరణ

**మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ గ్రాండ్ లాంచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్**

**అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలతో వినియోగదారుల మనసు గెలుచుకునే వాహనమిదేనని ప్రశంస**



**కూకట్ పల్లి, జూలై 27 (ప్రజా జ్యోతి)** :ఒకూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ది న్యూ బ్రెజ్జా -- ఎస్‌యూవీలకు చక్రవర్తి" గ్రాండ్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై నూతన బ్రెజ్జా కారును ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా షోరూమ్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసిన బండి రమేష్ మాట్లాడుతూ భారత ఆటోమొబైల్ రంగంలో మారుతి సుజుకి సంస్థ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకొని అత్యుత్తమ నాణ్యతతో కూడిన వాహనాలు, సేవలను అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ మేరకు కాలాను గుణంగా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం, అత్యున్నత భద్రతా ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన బ్రెజ్జా వాహనం మార్కెట్లో విశేష ఆదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహన రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రజల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తు న్నాయని పేర్కొన్న ఆయన, నాణ్యమైన సేవలు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న వరుణ్ మోటార్స్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.సి. రాజు, జనరల్ మేనేజర్ కృష్ణ, సహాయ జనరల్ మేనేజర్ ఆంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి పాల్గొని నూతన బ్రెజ్జా ప్రత్యేకతలను వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, పుష్పా రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాలి బాలాజీ, కలికోట బాలరాజు, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, గంధం రాజు, మధు, రాము, వాసు, క్రాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన బ్రెజ్జా ఆవిష్కరణ సందర్భంగా షోరూమ్‌లో సందడి నెలకొనగా, వాహన ప్రియులు, వినియోగదారులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన మోడల్ విశేషాలను ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# అక్రమ వెంచర్ పై పంచాయతీ అధికారులు కొరడా

**చౌదర్ గూడలో 111 జీవో కు విరుద్ధంగా అక్రమ వెంచర్**

**జెసిపి తో రోడ్డు ధ్వంసం కూల్చివేత**

**నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు**

**డిఎల్పిఓ సతీష్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూలై 27 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని డిఎల్పిఓ సతీష్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో 111 జీఓకు విరుద్ధంగా అక్రమ వెంచర్ చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్ తో కలిసి డిఎల్పిఓ సతీష్ రెడ్డి అక్రమ వెంచర్ పై కొరడా జలపించారు. జెసిబి తో వెంచర్కు వేసిన రోడ్డును పూర్తిగా ధ్వంసం చేసి కూల్చి వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో 111 జీవో ఉండడంవల్ల వెంచర్లకు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. ఈ జీవో కు వ్యతిరేకంగా ఎవరు అక్రమ వెంచర్ చేసిన నిర్మాణాలు చేపట్టిన కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఈ అక్రమ వెంచర్కు చౌదరి కూడా సర్పంచ్ తో పాటు కొంతమంది స్థానిక నేతల హస్తం ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పై అధికారులకు నివేదిక అందజేస్తామని అన్నారు. పై అధికారుల ఆదేశానుసారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు. కూల్చివేసిన అక్రమ వెంచర్ లో మరోసారి నిర్మాణాలు చేపట్టిన, వెంచర్ పనులు జరిపిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

# అల్లాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**పేదల కోసం పాఠశాల, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి**

**ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూలై 27 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్--18లోని ప్రభుత్వ భూమిని సందర్శించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సుమారు నాలుగు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని పేద ప్రజల ప్రయోజనాల కోసం కాపాడామని తెలిపారు. ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలతో పాటు స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ లక్ష్యంతో జీహెచ్ఎంసీ సహకారంతో రూ.50 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ స్థలంలో వీలైనంత త్వరగా పాఠశాల భవనాల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలను నిర్మించాలని కోరారు. ఒకవేళ ప్రస్తుత ప్రభుత్వం సహకరించకపోతే, భవిష్యత్తులో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పాఠశాల భవనాలను తప్పకుండా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు వ్యవహరించాలని హెచ్చరించారు. అదే సమయంలో చెరువుల పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, అయితే ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు లేదా చర్యలు తీసుకుంటే మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిది

**–సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్**

**అన్నెపు నీలమ్మ 11వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ లో అన్నదానం**



**రాజేంద్రనగర్, జూలై 27 (ప్రజా జ్యోతి)** అమ్మ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ అన్నారు. సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ తల్లి అన్నెపు ప్రభు ముదిరాజ్ 11వ వర్ధంతి సందర్భంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పేదలకు కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్రగిరి, రాచమల్ల యాదగిరి, ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్ ముదిరాజు, సుదర్శన్,రాజు, అలాగే సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ కార్మికులు సతీష్ ముదిరాజ్, లింగం యాదవ్, రాజు గౌడ్, మల్లేష్, స్నేహితులు విజయ్, శ్రీనివాస్ చారి, దేవేందర్, శైలేందర్, మల్లేష్ ,రవి, సురేందర్ ,రాజు యాదవ్, ఉదయ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుంకులగడ్డ శ్రీనివాస్ కాలనీలో రోడ్ల మరమ్మత్తు పనుల ప్రారంభం



**పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని తుంకులగడ్డ శ్రీనివాస్ కాలనీలో దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంభించారు. 8వ వార్డు కౌన్సిలర్ హబీబునిస అయ్యుబ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ కె. హనుమంతు, మున్సిపల్ కమిషనర్ మల్లేష్ సమక్షంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం తమ బాధ్యత అని అన్నారు. రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తయిన తర్వాత కాలనీవాసులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూములను రక్షించండి

-తాండూర్ లో జరుగుతున్న అక్రమాలపై అడ్డుకట్టేది
-ఎవాక్యూ, 130,111 సర్వేనెంబర్ భూములు అన్యాక్రాంతం
-జిల్లా కలెక్టర్ ను కలిసిన బిజెపి కౌన్సిలర్లు



**తాండూరు జులై 27 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 130 లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని భవన నిర్మాణం చేపట్టడం, అదేవిధంగా వినాయక చౌక్ వద్ద గల ఎవక్యు ప్రాపర్టీని ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని అలాగే వాల్మీకి నగర్ లోని సర్వేనెంబర్ 111 విజయ విద్యాలయ హై స్కూల్ ( వి వి హెచ్ ఎస్) కు చెందినటువంటి ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్కడ భవన నిర్మాణం పనులు కూడ పూర్తి చేయడం జరిగింది అన్నారు. తాండూర్ మున్సిపాలిటీ కి సంబంధించినటువంటి ఎవాక్యూ ప్రాపర్టీని కొంతమంది గ్రూపుగా ఏర్పడి ఆ ప్రాంతంలో భవన నిర్మాణం చేపడుతున్నారని కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు బిజెపి కౌన్సిలర్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 13 నవంబర్ 2025న అప్పటి జిల్లా కలెక్టర్ కు తాండూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తరపున తాండూర్ పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వ భూములను రక్షించాలని పిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి సమాధానమివ్వకపోగా అట్టి భవన నిర్మాణాలను ఆపేందుకు కూడా చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇలా తాండూర్ లో ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఆస్తులను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారారులు రాజకీయ నాయకులతో చేతులు కలిపి అట్టి స్థలాన్ని కబ్జా చేసి మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై దర్జాగా నిర్మాణ పనులు చేపడుతున్నారని చెప్పారు. దీనిపై వెంటనే విచారణ చేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని బిజెపి కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్లు అంతరం కిరణ్ , శ్రీకాంత్ రెడ్డి లు డిమాండ్ చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు ఆనందం పుట్టినరోజు వేడుకలు



**మోమిన్ పేట్ జులై 27 (ప్రజా జ్యోతి )** ఘనంగా కాంగ్రెస్ నాయకులు ఆనందం పుట్టిన రోజు వేడుకలు మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామ డైరెక్టర్ ఆనందం పుట్టినరోజు వేడుకలు మోమిన్ పేట్ లో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా .... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... కార్యకర్తల పుట్టినరోజులు గుర్తుంచుకొని వారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల సిరాజుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు పుట్టినరోజులే కాకుండా కార్యకర్తలకు ఏ చిన్న అవసరం ఉన్నా అలాగే పార్టీల అతీతంగా నేనున్నానంటూ ముందుకు వచ్చే మన వారాల సిరాజువద్దీన్ అన్న అని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో.. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విజయ్ బాటలో ధనుష్...

**చెన్నై :** తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. ఓఉఖీ, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్‌లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్‌ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది. అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడూతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్‌లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు.
పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.?ఇప్పుడు ధనుష్ కూడా తన అభిమాన సంఘాలను గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు దగ్గర చేయడం చూస్తుంటే.. ఆయన కూడా సైలెంట్‌గా భవిష్యత్ రాజకీయాలకు పునాదులు వేసుకుంటున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది. సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే, మరోవైపు ధనుష్ వేస్తున్న ఈ పొలిటికల్ అడుగులు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి

## పరారీలో ఉదయ్ కృష్ణారెడ్డి...

**హైదరాబాద్ :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సర్వీస్‌కు ఎంపికై, దేశానికి రక్షణగా నిలవాల్సిన ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారి వరుస తప్పిదాలతో తన భవిష్యత్తును తానే స్వయంగా ప్రమాదంలో పడేసుకుంటున్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న సమయంలో చోటుచేసుకున్న వివాదం నుంచి ఇప్పటివరకు ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లీగల్ అడ్వైజ్ తీసుకుని బాధ్యతాయుతంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సిన అధికారి.. ముందస్తు ప్రణాళిక లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ, విచారణాధికారులకు చిక్కకుండా పరారవడం ఆయన లీగల్ పొజిషన్‌ను మరింత బలహీనం చేస్తోంది. ఈ వివాదానికి మూలం పోలీస్ అకాడమీ శిక్షణ కాలంలోనే పడింది. వివాహిత అయిన తోటి మహిళా ట్రైనీ ఆఫీసర్‌తో సన్నిహిత సంబంధం కొనసాగించడం, ఆ తర్వాత వారి మధ్య తలెత్తిన విభేదాలు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కే వరకు వెళ్లడం మొదటి తప్పిదమైతే.. దాన్ని సరిదిద్దుకునే అవకాశం ఉన్న దశలో కేసు తీవ్రతను తగ్గించుకోలేకపోవడం రెండో తప్పిదంగా మారింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సదరు మహిళా అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు కావడం, అకాడమీ నిబంధనలు మరియు సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల కింద ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌కు గురికావడంతో కెరీర్ మొదటికే ఎసరు వచ్చింది. కేసు నమోదైన తర్వాత పరిస్థితిని నైతికంగా, సాంకేతికంగా ఎదుర్కోవాల్సింది పోయి.. ఆత్మహత్యాయత్నం నాటకం ఆడటం, సూసైడ్ నోట్ పేరుతో మరికొందరిపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ముందుకు రావడం ఉదయ్ కృష్ణారెడ్డి చేసిన మరో పెద్ద పొరపాటు. హైదరాబాద్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం పోలీసుల విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. డిపార్ట్‌మెంట్‌కు, పోలీసులకు ఇచ్చిన రెండు చిరునామాల్లోనూ ఆయన అందుబాటులో లేకపోవడంతో నోటీసులు సైతం అందజేయలేని పరిస్థితి ఏర్పడింది. చట్టాన్ని రక్షించాల్సిన అధికారి స్థానంలో ఉండి, చట్టం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం ఐపీఎస్ అధికారులకు వర్తించే ఆల్ ఇండియా సర్వీసెస్ డిసిప్లిన్ రూల్స్ ప్రకారం తీవ్రమైన నేరం. "చట్టం చేతులు చాలా పొడవు.. ఎంత తప్పించుకుంటే అంతగా ఇరుక్కుపోతారు" అనే కనీస స్పృహ ఒక ఐపీఎస్ అధికారికి లేదు. ఉదయ్ కృష్ణారెడ్డి పరారీలో ఉండటం మాని, ధైర్యంగా విచారణాధికారుల ముందుకు వచ్చి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి చట్టపరమైన మార్గాలను అన్వేషించాలి. ఒకవేళ తప్పు జరిగినట్లయితే, చట్టపరిధిలోనే న్యాయపోరాటం చేస్తూ సెటిల్మెంట్ ద్వారా లేదా తక్కువ శిక్షతో బయటపడేలా చూసుకుని సర్వీసును కాపాడుకునే ప్రయత్నం చేయాలి తప్ప.. విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోతే సర్వీస్ నుంచి డిస్మిస్ య్యే ప్రమాదం ముంచుకొస్తుంది. కష్టపడి సాధించిన డ్రీమ్ కెరీర్‌ను నిలబెట్టుకోవాలంటే ఇప్పటికైనా ఆయన విచారణకు అందుబాటులోకి రావడం ఒక్కటే ఏకైక మార్గం

## రాజకీయాలకు సిద్ధప్ప గుడ్ బై

**బెంగళూరు :** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. నేటి రాజకీయం తీవ్రంగా కలుషితమైందని, అవినీతిమయంగా మారిన ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నిజాయితీతో కూడిన రాజకీయానికి స్థానం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండ్య జిల్లా కేఆర్ పేట్‌లో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు. వయస్సు పైబడటం, ఆరోగ్యం క్షీణించడం కూడా తన నిర్ణయానికి ప్రధాన కారణాలని సిద్ధరామయ్య వివరించారు. ప్రస్తుతం తనకు 79 ఏళ్లు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వ పదవీ కాలం ముగిసేసరికి తనకు 81-82 ఏళ్లు వస్తాయని పేర్కొన్నారు. గతంలో ఉన్నంత శారీరక సామర్థ్యం, ఉత్సాహంతో పని చేయడం ఇకపై సాధ్యం కాదని ఆయన తెలిపారు. వరుణ నియోజకవర్గ ప్రజలు మళ్లీ పోటీ చేయాలని తనపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఇకపై ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గత కాలపు రాజకీయాలను గుర్తుచేసుకుంటూ.. ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలే డబ్బులు ఇచ్చి గెలిపించేవారని, కానీ నేడు గెలవాలంటే ప్రజలకే డబ్బులు పంచాల్సిన పరిస్థితులు దాపురించాయని సిద్ధరామయ్య ఆవేదన చెందారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ప్రారంభమైన తన 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములను చూశానని, అయితే ఎన్నడూ తన సిద్ధాంతాలకు, అంతరాత్మకు విరుద్ధంగా ప్రవర్తించలేదనే సంతృప్తి తనకు ఉందని వ్యాఖ్యానించారు. 2028 నాటికి తన రాజకీయ జీవితం అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. ఎన్నికల బరి నుంచి తప్పుకున్నప్పటికీ, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతుకను వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనను తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, వారి రుణం తీర్చుకోవడానికి తన శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పూర్తి కాలం సీఎంగా కొనసాగాలనుకున్న ఆయనకు హైకమాండ్ షాకిచ్చింది. డీకే శివకుమార్ ను పదవిలో కూర్చోబెట్టారు

## షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్

**హైదరాబాద్ :** షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది. ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ టి. నర్సింహా రాజుకు ఘన వీడ్కోలు



**బాలానగర్, జూలై 27 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లిన సీఐ టి. నర్సింహా రాజుకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నర్సింహా రాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, సరిత రెడ్డి, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది హాజరై నర్సింహా రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలం సమర్థవంతంగా సేవలందించిన ఆయన విధి నిర్వహణను కొనియాడారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ఒక పోలీస్ అధికారి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గౌరవప్రదంగా వీడ్కోలు పలకడం మంచి సంప్రదాయమని అన్నారు. గచ్చిబౌలి ట్రాఫిక్ విభాగంలోనూ అదే అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన కాలంలో ఉన్నతాధికారులు, సహోద్యోగులు అందించిన సహకారం తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక

# యంగ్ ఇండియా స్కూల్‌ను వెంటనే ప్రారంభించాలి

- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి
- ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన బీజేపీ నేతలు




**చేవెళ్ల, జూలై 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం మండల విద్యాధికారి పురం దాస్ (ఎంఈఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రెసిడెన్షియల్ స్కూల్ ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఆలస్యం చేయకుండా చేవెళ్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడంలో ఇటువంటి విద్యాసంస్థలు కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణగౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిసరి శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు గౌడ్, శివకుమార్ గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పాగా వెంకటేష్, గణేష్, రామకృష్ణ, జయసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్‌నగర్‌లో రూ.30 లక్షల సీసీ రోడ్లకు శ్రీకారం



**అల్వాల్, జూలై 27 ప్రజా జ్యోతి** అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ కాలనీతో పాటు సాయి కాలనీలోని కొంత భాగంలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ అభివృద్ధి పనులతో కాలనీవాసులకు మెరుగైన రహదారి సౌకర్యం కలగడంతో పాటు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాలనీవాసులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంతో కాలంగ పెండింగ్‌లో ఉన్న ఈ పనులను ప్రారంభించినందుకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మణికుమార్, గిరిరాజ్, సంతోష్, నాగేందర్, నాయుడు, శివకుమార్, త్రిపాఠి, మీరా కుమారి, మంజుల, రాజ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవా, సర్వేష్ యాదవ్, రాము, వెంకటేష్ గౌడ్, వెంకట్, సంపత్ యాదవ్, నవీన్, కేసీఆర్, చింటూ, అరుణ్, సురేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నచిన్న తప్పులను ఎత్తిచూపే బి ఆర్ ఎస్ నాయకులకు సమస్య ఎప్పటి నుంచి ఉందో గుర్తుంచుకొని మాట్లాడాలి..

**చిన్నచిన్న తప్పులను ఎత్తిచూపే బి ఆర్ ఎస్ నాయకులకు సమస్య ఎప్పటి నుంచి ఉందో గుర్తుంచుకొని మాట్లాడాలి..**



**శంకర్ పల్లి: జూలై 27. (ప్రజా జ్యోతి )**చిన్న చిన్న తప్పులను ఎత్తిచూపే బి ఆర్ ఎస్ నాయకులకు సమస్య ఎప్పటి నుంచి ఉందో గుర్తుంచుకొని నిరసనలు, ధర్నాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేకూర్త గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి లు అన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిధులు విడుదలై పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రోడ్ల వద్ద ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు చేసిన ధర్నాను వారు తప్పు పట్టారు. అభివృద్ధి జరుగుతున్న సమయంలో ఆందోళన చేసి తాము అభివృద్ధి చేశామని చెప్పుకోవడం బి ఆర్ ఎస్ నాయకులకు అలవాటైందని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేసే కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ఆదివారం ఆందోళన చేసిన రోడ్డుకు కిలోమీటర్కు కోటి రూపాయల చొప్పున 40 కోట్ల రూపాయలతో ప్రత్యేక ప్రాజెక్టు కింద కేటాయించబడ్డాయని గుర్తు చేశారు. ఆ పనులు టెండర్ దశలో ఉందని చెప్పారు. పదేళ్ల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిందని తెలిపారు. ధరణి తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పాలు చేశారని ఆరోపించారు. హెచ్ఎండిఏ నిధులతో మండలంలోని పలు రోడ్లు, మునిసిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో జరుగుతున్నాయని తెలిపారు. రూ. 75 లక్షలతో బీడీఎల్ ప్రధాన చౌరస్తా సుందరీకరణ జరిగిందని, వీటి ప్రారంభోత్సవం మంత్రి శ్రీధర్ బాబుతో చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రకాష్ గుప్తా, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, డైరెక్టర్లు మల్లేష్, ప్రశాంత్ రెడ్డి, శంకర్పల్లి మండల యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి,నాయకులు శేరి అనంతరెడ్డి, గోపాల్, జూలకంటి పాండురంగారెడ్డి, పార్శి బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్**



బోయిన్ పల్లి,జూలై 27 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరిగే బోనాల మహోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులను ఆదేశించారు.బోనాల పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే శ్రీగణేష్ మల్కాజిగిరి డీసీపీ (లా అండ్ ఆర్డర్) శ్రీధర్, ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల పరిసరాల్లో చేపట్టాల్సిన భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఆలయాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా విస్తరణ, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, భక్తుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.బోనాల సందర్భంగా వేలాది మంది భక్తులు ఆలయాలకు తరలివస్తారని, వారి భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు.భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా అమ్మవారిని దర్శించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.పోలీసు అధికారులు కూడా పండుగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు సమర్థంగా అమలు చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# ఆగస్టు 1న హైదరాబాదులో జరిగే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి యు పి ఎస్) మహాధర్నా పోస్టర్‌ను ఎంఈఓ చేతుల మీదుగా ఆవిష్కరణ..



**శంకర్ పల్లి: జూలై 27.( ప్రజా జ్యోతి )** శంకర్పల్లి మండలంలోని సత్వ అకాడమీలో నిర్వహిస్తున్న మూడు రోజుల ఎస్‌జీటీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఆగస్టు 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( టి యు పి ఎస్) మహాధర్నా పోస్టర్‌ను మండల విద్యాధికారి రవీందర్ రావు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రియమైన ఉపాధ్యాయ సోదర సోదరీమణులారా,

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు, పీఆర్సీ అమలు, సీపీఎస్ సమస్య పరిష్కారం, పెన్షనర్లకు రావలసిన బకాయిలు మరియు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయడం మనందరి బాధ్యత,

ఇది ఏ ఒక్క సంఘానికి సంబంధించిన కార్యక్రమం కాదు. ఇది మన అందరి సమస్య -- మనందరి హక్కు. అందువల్ల సంఘాలకు అతీతంగా ప్రతి ఉద్యోగి, ప్రతి ఉపాధ్యాయుడు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపు ను ఇవ్వటం జరిగింది .ఈ కార్యక్రమంలో ఖాఖా మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బసవరాజు, సంఘ సభ్యులు జంగయ్య, కృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, జంగయ్య, భక్తప్ప, నందు, రాజేందర్ తదితరులు, అలాగే శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

**ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్**

**జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రెస్ మీట్లు నిర్వహించాలని పిలుపు**

**ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది: న్యాలటి మహిపాల్**




**మొయినాబాద్, జూలై 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించి, ఎన్నో కష్టనష్టాలను భరించి పోరాడిన వేలాది మంది ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని ఫోరం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జూలై 27 సోమవారం జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రెస్ మీట్లు నిర్వహించి ఉద్యమకారుల సమస్యలను ప్రజలకు తెలియజేయాలని ఫోరం పిలుపునిచ్చింది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

ఫోరం ప్రధాన డిమాండ్లలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను తక్షణమే ప్రారంభించడం, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం, ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం, అలాగే వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం, సంక్షేమం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు లభించే వరకు తమ పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అవినాశ్, ఎం. నర్సిములు, పి.వి. రత్నం, జగన్, బి. వెంకటేష్ యాదవ్, ముకుందరెడ్డి, భిక్షపతి, రాజు, భాస్కర్, కుమ్మరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మొయినాబాద్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు న్యాలటి మహిపాల్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చడమే నిజమైన తెలంగాణ ఆత్మకు నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# నూతన సీఐని కలిసిన బజరంగ్ దళ్ అధ్యక్షుడు శివ



**చేవెళ్ల, జూలై 27 (ప్రజా జ్యోతి):** నూతనంగా చేవెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డిని బజరంగ్ దళ్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ధర్మసాగర్ శివ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ శివ మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో చేవెళ్ల మండలంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో పోలీసు శాఖ నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో సీఐ నరేందర్ రెడ్డి విజయవంతంగా సేవలందించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లో ట్రాఫిక్ చైతన్యం పెంపొందించడమే లక్ష్యం:ఏసిపి శంకర్ రాజ్

. లాల్‌బజార్ ప్రభుత్వ పాఠశాలలో 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు





**బోయిన్ పల్లి, జూలై 27.(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, వారే ట్రాఫిక్ భద్రతకు రాయబారులుగా మారాలని తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం తిరుమలగిరిలోని లాల్‌బజార్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, ఫుట్‌పాత్‌లపై నడవడం, ట్రాఫిక్ సిగ్నళ్లను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు.అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిర్లక్ష్య చర్యలు తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ భద్రతపై అవగాహన కల్పిస్తూ 'ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్లుగా' బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఎల్. విజయలక్ష్మి, అదనపు ఇన్‌స్పెక్టర్ పి. రామనయ్య, ఉపాధ్యాయులు శ్రీనాథ్ శర్మ, భాగ్యవతి, విక్టోరియా, ఆర్. రామకృష్ణ, శ్రీనివాసరావు (పీ.ఈ.టీ.), విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు ఆసక్తిగా స్వీకరించి ట్రాఫిక్ పోలీసుల సేవలను అభినందించారు.

# శంకర్ పల్లి మండలంలోని కొండకల్, మోకిలా గ్రామాలలో జలసిరి సమావేశాలు..

ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్..




**శంకర్ పల్లి: జూలై 27( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలంలోని కొండకల్, మోకిలా గ్రామాలలో సోమవారం తెలంగాణకు జలసిరి కార్యక్రమం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టవలసిన పనుల గురించి గ్రామసభలో వివరించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి ఒక మ్యాజిక్ షో పిట్ నిర్మించుకోవాలని, ప్రతి పంట పొలానికి ఒక ఫామ్ పాండు నిర్మించుకోవాలని అలాగే ప్రతి గ్రామానికి ఒక పార్కులేషన్ ట్యాంక్ నిర్మించి వర్షం నీరు వృధా పోకుండా ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టుకోవాలని సూచించారు. అలాగే ఎల్ నినో ద్వారా సంభవిస్తున్న వాతావరణ మార్పులను గమనించి పంటలను వేసుకోవాలని, వరి పంటకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర పంటలపై మొగ్గు చూపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎరుకల శేఖర్, చిట్టెంపల్లి శేఖర్ ,ఉప సర్పంచులు వార్డు సభ్యులు మహిళ సమాఖ్య ప్రతినిధులు అలాగే గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ

ఉత్తర్వు: రేషన్ కార్డు దారులకు కుటుంబ నమోదు పత్రం (ఫ్యామిలీ రిజిస్టర్ ) జారీ



**ఉప్పల్,జులై27,(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని రేషన్ కార్డు దారులకు కుటుంబ నమోదు పత్రం (ఫ్యామిలీ రిజిస్టర్ ) జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రేషన్ కార్డుకు అనుసంధానమైన కుటుంబ వివరాలను తాజాగా, ప్రామాణికంగా నమోదు చేసిన పత్రం అందుబాటులోకి వస్తుంది. వివిధ ప్రభుత్వ సేవలు మరియు సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడంలో ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది.దరఖాస్తు విధానం: ఈ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీ సేవ (మీ సేవ ) కేంద్రాల ద్వారా పొందవచ్చు.అర్హులైన రేషన్ కార్డు దారులు అవసరమైన పత్రాలతో తమ సమీప మీ సేవ కేంద్రాన్ని సందర్శించి కుటుంబ నమోదు పత్రాన్ని పొందవలసిందిగా కోరడమైనది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ ప్రభుత్వం

# పోలీస్ అధికారి కావాలన్న రాహుల్ కోరికను నెరవేర్చిన సీపీ సుమతి బడుగుల, ఐపీఎస్



**ఉప్పల్,జూలై27,(ప్రజాజ్యోతి)** పుట్టుకతోనే దివ్యాంగుడైన రాహుల్‌కు పోలీస్ అధికారి కావాలన్నది చిరకాల కోరిక. ఒక్కరోజైనా పోలీస్ అధికారి కుర్చీలో కూర్చోవాలన్న అతని ఆకాంక్షను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి బడుగుల, ఐపీస్ నెరవేర్చారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో రాహుల్‌ను తన కుర్చీలో కూర్చోబెట్టి, పోలీస్ క్యాప్ ధరింపజేసి ఆప్యాయంగా పలకరించారు. తన కల సాకారమైన ఆనందంలో రాహుల్ ముఖంలో వెల్లివిరిసిన చిరునవ్వు అందరినీ ఆకట్టుకుంది.విధి నిర్వహణలో కర్తవ్యం.సమాజం పట్ల మానవత్వం.మల్కాజిగిరి పోలీసుల నిబద్ధత.

# కళ కళ కోసం కాదు ప్రజలందరి కోసం

వైభవంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కళా మేళా
వివిధ కళా రంగాలతో ఆకర్షించిన కళాకారులు
సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా కళా నైపుణ్యాలు

**యాచారం, జూలై 27 (ప్రజాజ్యోతి):**.కొత్తపల్లిలో ప్రజానాట్యమండలి సాంస్కృతిక కళా మేళాను అంగరంగ వైభవంగా నిర్వహించారు.



కళాకారుల కళా ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకొని అబ్బురపరిచాయి. ఒగ్గు కథలు, బుర్రకథలు, పల్లె పాటలు, యక్షగానం, వివిధ కళా రంగాల ప్రదర్శనతో కళలు ప్రజలందరిని ఎంతగానో అలరించాయి. సమాజంలోని సామాజిక స్థితిగతుల సమాజ విలువల అంతరాలకు అద్దం పట్టేలా కళాకారుల కళా నైపుణ్యాలు అద్భుతంగా నిలిచాయి. కల అంటే కళ కోసం కాదని కళ అంటే ప్రజలందరికీ కోసమని తెలిపేందుకే సాంస్కృతిక కళా మేళా నిర్వహించినట్లు నిర్వాహకులు చెప్పారు. కళాకారుల కళా ప్రదర్శనను మరింత ప్రోత్సహించేలా కళాకారులకి ప్రశంసా పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పిఎన్ఎం పాటల ప్రేమికుడు బండి సత్తన్న, సీనియర్ నాయకులు తులసిగారీ నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు ఎం జె వినోద్, సీనియర్ నాయకులు అల్లంపల్లి నరసింహ, సర్పంచ్ చిక్కుడు వెన్నెల శేఖర్, ఉప సర్పంచ్ కాలే అనిత రమేష్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గడ్డం గణేష్ జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు భూషణ్, జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్, వార్డు సభ్యులు, శివకుమార్, అరవింద్, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సోదరులను పరామర్శించిన చేవెళ్ల నాయకులు

రుక్కమ్మ మృతికి ఘన నివాళి.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**చేవెళ్ల, జూలై 27(ప్రజా జ్యోతి):** పట్నం సోదరుల తల్లి పట్నం రుక్కమ్మ మృతి చెందడంతో చేవెళ్ల ప్రాంతానికి చెందిన నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. షాబాద్‌లోని పట్నం కుటుంబ నివాసానికి వెళ్లిన నాయకులు రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలతో కలిసి చేవెళ్ల నాయకులు రుక్కమ్మకు నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆడపడుచుగా రుక్కమ్మతో తమకు ఉన్న అనుబంధాన్ని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, బండారు ఆగిరెడ్డి, మాణిక్‌రెడ్డి, పడాల ప్రభాకర్, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మద్దెల శ్రీనివాస్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ యోగానికి గురైన పట్నం సోదరులను మాజీ ఐపీఎస్, సీనియర్ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు

**షాబాద్ జూలై 27 (ప్రజాజ్యోతి )** తల్లి పట్నం రుక్కమ్మ మృతి నేపథ్యంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మనుమడు షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి లను షాబాద్ లోని ఇంటికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు. ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు,మహిపాల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# మినీ ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు



ధన్యవాదాలు తెలియజేసిన కొంపల్లి ముదిరాజ్

**ఉప్పల్, జులై27, ప్రజాజ్యోతి** రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు కు ఉపేందర్ ముదిరాజ్

# ఫామ్ పాండ్ ల నిర్మాణాలతో నీటి నిల్వల పెంపు

ఎంపీడీవో రాధా రాణి
సర్పంచ్ సుగుణ సంపత్ ఆధ్వర్యంలో గ్రామసభ
జలసిరి ఫామ్ పాండ్స్ పై విస్తృత అవగాహన



**యాచారం, జూలై 27 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి నక్కర్తలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో రైతువేదికలో గ్రామసభ నిర్వహించారు. సభలో జల సిరి ఫామ్ పాండ్స్, పంట కుంటలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. సర్పంచ్, ఎంపీడీవో మాట్లాడారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఫాం పాండ్ ల (నీటి కుంటలు) నిర్మాణాలు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఫామ్ పాండ్ ల నిర్మాణాలతో నీటి నిల్వలు పెరుగుతాయని చెప్పారు. పంట పొలాల్లో వర్షం నీటిని పరిరక్షించుకునేలా తోడ్పడడంతోపాటు వర్షా బావ పరిస్థితుల్లో ఫాం పాండ్ లలో వర్షం నీరు చేరి పంటలకు ప్రధాన నీటి వనరుగా ఉపయోగపడతాయన్నారు. రైతులంతా ఫాం పాండ్ లు నిర్మించుకోవడానికి ముందుకు రావాలన్నారు. గ్రామంలోని అన్ని ప్రధాన కూడళ్ళలోనూ, ఇళ్ల పరిసరాలలోనూ పచ్చదనం మరింత సంతరించుకునేలా మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎండి సమీరుద్దీన్
- ఉపాధ్యక్షుడిగా శ్యామ్



**చేవెళ్ల, జూలై 27 (ప్రజా జ్యోతి):** ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, నేషనల్ లీగల్ సెల్ కార్యదర్శి అక్బర్ ఆదేశాల మేరకు చేవెళ్ల పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్ణాకర్ గౌడ్ నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా ఎండీ సమీరుద్దీన్, ఉపాధ్యక్షుడిగా శ్యామ్, మండల కార్యదర్శిగా ఎండీ ఇర్ఫాన్, సహాయ కార్యదర్శిగా జావీద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. నూతన కమిటీ విద్యార్థుల ప్రయోజనాల కోసం సమష్టిగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి సుమన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శాంసన్, మాజీ మండల అధ్యక్షుడు భాను మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్ఎస్‌యూఐ ముందుండి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ సీనియర్ నాయకుడు సాయి, నూతన కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి
గునుగల్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రజలకు అవగాహన
మాదకద్రవ్యాలతో పెడదారిన పడుతున్న యువత
యువత నడుం బిగిస్తేనే మాదకద్రవ్యాల నిర్మూలన



**యాచారం, జూలై 27 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల దుష్ప్రభావంతో ప్రధానంగా యువత అర్ధాంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుం బిగిస్తేనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని మహేశ్వరం జోన్ డిసిపి నారాయణరెడ్డి చెప్పారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సాయం పొందేలా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారం ఓటిపిలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డు గోప్యంగా ఉంచుకోవాలని ఇతరులతో పంచుకోవద్దన్నారు. అనుమానాస్పద కాల్స్, లింకులు, మెసేజ్ ల పట్ల స్పందించ వద్దన్నారు. నేరం ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే పోలీసులకు హెల్ప్ లైన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. ఏసిపి కేపివి

# జన్మదిన వేడుకలను సేవా దినోత్సవంగా జరుపుకున్న సయ్యద్ సమీర్

.పేద కుటుంబాలకు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ
. సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తి: యువ నాయకుడు ముద్దం మల్లిఖార్జున్ యాదవ్



**బోయిన్ పల్లి, జూలై 27.(ప్రజా జ్యోతి):** జన్మదిన వేడుకలను ఆడంబరంగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సమాజానికి ఆదర్శమని యువ నాయకుడు ముద్దం మల్లిఖార్జున్ యాదవ్ అన్నారు.సయ్యద్ దస్తగిరి కుమారుడు సయ్యద్ సమీర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పేద కుటుంబాలకు నెలరోజులకు సరిపడా నిత్యావసర రేషన్ సామగ్రిని పంపిణీ చేసే సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముద్దం మల్లిఖార్జున్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం అభినందనీయమని కొనియాడిన ఆయన, సయ్యద్ సమీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సేవా కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె జంగయ్య యాదవ్, మసూద్ పటేల్, నదీమ్, వాజీద్, శ్యాంసుందర్, మోహన్, శేఖర్ యాదవ్, మణిరత్నం తదితరులు పాల్గొని పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

# పెంజర్ల లో జలసిరి' గ్రామసభ

నీటి సంరక్షణపై అవగాహన
సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
ముఖ్యఅతిథిగా సి హెచ్ అరుంధతి



**కొత్తూర్ జులై 27 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన 'జలసిరి' కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ అరుంధతి హాజరై సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ..గ్రామంలో ప్రతి చేనులో ఫాంపాండ్,ప్రతి ఇంటికి మ్యాజిక్ సో ఫీట్లు, బోర్వెల్ రీఛార్జ్ వ్యవస్థ ఏర్పాటుతో భూగర్భ జలాలను పెంపొందించి నీటి కొరతను అధికమించాలని గ్రామస్తులకు అవగాహన ఆమె కల్పించారు.వర్షపు నీటిని వృధా కాకుండా భూమిలోకి ఇంకించే చర్యలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గౌస్,వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కాటం రమా దేవి, ఆర్ రాములు,కమ్మరి వేదంతా చారి, మై బుజ్జి,అర్బాస్, మామిడి రాజేందర్ రెడ్డి, ఆకలపల్లి సహా దేవ్,అంగన్వాడిలు ఆశా వర్కర్స్,మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న సబితా గోవర్ధన్ రెడ్డి

గ్రామాభివృద్ధికి గుర్తింపుగా బహుజన సాహిత్య అకాడమీ సత్కారం



**షాబాద్ జూలై 27 (ప్రజాజ్యోతి )** గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మల్లారెడ్డిగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న షాబాద్ మండలం మల్లారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ అమీర్పేట సబితా గోవర్ధన్ రెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ ఉత్తమ సర్పంచ్ అవార్డు లభించింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సబితా గోవర్ధన్ రెడ్డి ఈ అవార్డును నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం అందుకున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన విశిష్ట సేవలను గుర్తిస్తూ బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ పాల్గొని సబితా గోవర్ధన్ రెడ్డిని అభినందించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తమ్మలి రమేష్, మల్లారెడ్డిగూడ గ్రామ ఉపసర్పంచ్ మాణిక్యం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూనివర్సిటీ చర్చ అనంతరం యువతి అదృశ్యం

.18 ఏళ్ల విద్యార్థిని కోసం గాలింపు
.బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**బోయిన్ పల్లి, జూలై 27.(ప్రజా జ్యోతి):** న్యూబోయిన్‌పల్లి పరిధిలో 18 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూబోయిన్‌పల్లి పెన్షన్ లేన్‌కు చెందిన శ్రుతి (18) అనే విద్యార్థిని ఈ నెల 26వ తేదీ రాత్రి యూనివర్సిటీ, ఉద్యోగానికి సంబంధించిన అంశంపై కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం ఇంటి నుంచి వెళ్లిపోయింది. అనంతరం ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు.దీంతో యువతి తల్లి రత్న బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు.

# నూతన సర్పంచుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ శివయ్యకు ఘన సన్మానం

**మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం ఎంపీడీవో శ్రీనిజ**

**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి**



**యాలాల జూలై 27 ।ప్రజా జ్యోతి** యాలాల గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య నూతన మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మండలంలోని సర్పంచులు ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీనిజ మాట్లాడుతూ,నూతన అధ్యక్షుడు సిహెచ్ శివయ్యకు అభినందనలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అలాగే యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అవసరమని సూచించారు. ప్రజల సహకారంతో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తూ గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందిన సిహెచ్ శివయ్యకు సర్పంచుల సంఘం అధ్యక్ష బాధ్యతలు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

నూతన అధ్యక్షుడు సిహెచ్ శివయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండలంలోని సర్పంచులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల హక్కుల పరిరక్షణ,గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరినీ సమన్వయం చేసుకుంటూ నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచులు,గ్రామ నాయకులు,అధికారులు పాల్గొని నూతన అధ్యక్షుడు సిహెచ్ శివయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విఠల్ రెడ్డి,మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్,ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు అగ్గనూర్ వెంకటయ్య, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు పెర్కంపల్లి నర్సిములు,గంగాసాగర్ మల్లేశం,కార్యదర్శి మీనాక్షి ఓమ్లా నాయక్ తాండ కార్యదర్శి రుక్మిణిగౌడ్ అడల్పూర్,ఆర్గనైజర్ గౌరైపల్లి,వై లక్ష్మీ మల్లేశం,ట్రెజరర్ పగిడిపల్లి శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# పరిగి పోలీస్ స్టేషన్‌కు మల్టీ జోన్- ఐజీపీ షహనవాజ్ ఖాసీం వార్షిక తనిఖీ

**పోలీసుల పనితీరుపై ప్రశంసలు.. సైబర్ నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్ బలోపేతంపై దిశానిర్దేశం**





పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి): వార్షిక తనిఖీలలో భాగంగా మల్టీ జోన్--×× ఐజీపీ షహనవాజ్ ఖాసీం సోమవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐజీపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఐజీపీ పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తనిఖీలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, విధి నిర్వహణ తీరు, ప్రజల పట్ల వ్యవహరించే విధానం, కార్యాచరణ సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సాధించిన విజయాలు, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ఐజీపీ, "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థ, నేరాల నియంత్రణలో వాటి వినియోగాన్ని పరిశీలించి పోలీసుల పనితీరును ప్రశంసించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, స్టేషన్ డైరీలు, వివిధ రిజిస్టర్లు, మాల్ఖానా నిర్వహణ, రిసెప్షన్, లాక్‌అప్, కంప్యూటర్ విభాగం, మహిళా సహాయ కేంద్రం, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, డిజిటల్ రికార్డుల నిర్వహణ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కేసుల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, ప్రతి కేసులో నాణ్యమైన సాక్ష్యాధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, రికార్డుల నిర్వహణలో నిర్దేశిత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఐజీపీ మాట్లాడుతూ, "ప్రతి పోలీస్ అధికారి తనలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి నిరంతరం అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలి. సరైన అలవాట్లు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, సేవా దృక్పథం ప్రతి పోలీస్‌కు అత్యంత అవసరం. ప్రజలకు న్యాయం చేయడం, వారి విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రతి పోలీస్ బాధ్యత" అని అన్నారు.

అదేవిధంగా సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, ఎన్డిపిఎస్ చట్టం కింద మాదకద్రవ్యాల నిర్మూలనకు మరింత కఠిన చర్యలు కొనసాగించాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందిస్తూ గోల్డెన్ అవర్ సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా పోలీస్ అధికారులు వేగంగా స్పందించాలని, ప్రతి ప్రాణం విలువైనదనే భావనతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో మరింత స్నేహపూర్వకంగా మెలుగుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయాన్ని పెంపొందించాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వ్యవస్థలు, సీసీటీవీ నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పరిగి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఐజీపీ మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి పోలీస్ అధికారి విధి నిర్వహణతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్ రాజేష్ మీనా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన కృష్ణ , ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా..

**లారీ డ్రైవర్ కు గాయాలు**



యాలాల్ జూలై 27 ప్రజా జ్యోతి కారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి గేట్ వద్ద అదుపు తప్పి లారీ బోల్తా పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో నంబర్ ఖా 36ణ 1198 గల లారీ తాండూరులో ఇటుకల లోడ్ కాలీ చేసి కొడంగల్ వైపు నవీన్ అనే వ్యక్తి డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్న సమయంలో అదుపుతప్పి తిమ్మాయపల్లి గేటు వద్ద రోడ్డు దిగి కిందపడినది.ఈ ఘటనలో బోల్తా పడ్డ లారీ నుండి డ్రైవర్ ను స్థానికులు బయటకు తీశారు. డ్రైవర్ కు గాయాలు కాగా వైద్య చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యంతో నడిపి లారీ బోల్తా పడడానికి కారణం కావడం వల్ల అతనిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై విటల్ రెడ్డి తెలిపారు.

## సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

**రంగారెడ్డి** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు. భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.

## సర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న తహాశీల్దార్, ఎంపీడీవో



**బషీరాబాద్ జూలై 27 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో సోమవారం సర్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్,షాహిదా బేగం, ఎంపీడీవో సంపత్ కుమార్, సూపర్వైజర్, బిఎల్ వోలు, బూతు స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంలో తహశీల్దార్ షాహిదాబేగం మాట్లాడుతూ ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిబంధనాల ప్రకారంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనర్హులు పేర్లు తొలగింపు, వివరాల సవరణ, చిరునామ మార్పులు వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏ యాస్ డి (ఆబ్సెంట్, సిఫ్ట్ టింగ్, డెత్ ) వాటిని ముఖ్యంగా పరిశీలించి నమోదు చేసుకోవాలని సూచించారు. బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగార్జున రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, జిపిఓ బుగ్గయ్య, అంగన్వాడీ టీచర్స్ బూతు లెవల్ ఏజెంట్ రవీంద్ర సింగ్, రాజు కులకర్ణ, నర్సింలు రాము నాయక్ ,కాశీద్, సునీల్ ప్రసాద్, జమీర్,బాలే సాబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.20 లక్షల విలువైన చెత్త సేకరణ వాహనాల ప్రారంభోత్సవం



**మోమిన్‌పేట్ 27 (ప్రజా జ్యోతి)** గ్రామంలో పారిశుధ్య సేవలను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.20 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలను సోమవారం ఎంపీడీవో సృజన సాహిత్య, గ్రామ సర్పంచ్ సంధ్యా సుభాష్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామస్తులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవోను సృజన సాహిత్య, తాసిల్దార్ మునీరుద్దీన్ అధికారులను సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాజ మల్లయ్య ఎంపీఓ సంజయ్ కుమార్, ఆర్ ఐ గోవర్ధన్, కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్, శోభన్, రమేష్, జ్యోతి, పాండు, లావణ్య, స్వాతి, అనిత, సువార్త, సురేష్, అంజన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన చౌడాపూర్ మండల నాయకులు



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) జూలై 27** : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి--కన్మన్ కల్వ రోడ్డు మరియు మల్కాపూర్--వీరాపూర్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఫారెస్ట్ పర్మిషన్ మంజూరు చేసినందుకు జిల్లా అటవీ శాఖ (డిస్ట్రిక్ట్ ఫారెస్ట్) అధికారి శ్రీ విశాల్ బాటుల ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు సహకరించిన అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చి ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమేష్ కుమార్,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్,ఉమ్మడి కుల్కచర్ల పిఏసిఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్,కొత్తపల్లి రాఘవేందర్,మన్యం,మల్కాపూర్ రామాంజనేయులు,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి గారు,రామకృష్ణ రెడ్డి,ఉపసర్పంచ్ గోపాల్,మరికల్ సత్యకుమార్,కన్మన్‌కల్వ రాజు,పిఏసిఎస్ డైరెక్టర్ చెన్నయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌డీ, డబుల్ ఓటర్ల ఫారాలు వెంటనే సమర్పించాలి:

**13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ**



పరిగి, జూలై 27 (ప్రజాజ్యోతి):ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఏఎస్‌డీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) అలాగే డబుల్ ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సమర్పించాలని పరిగి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ కోరారు.కౌన్సిలర్ మాట్లాడుతూ, పీఎస్ నంబర్లు 214, 215 పరిధిలోని ఓటర్లు ఖాన్ కాలనీలోని సిద్ధార్థ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ కేంద్రంలో తమ ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఒకవేళ ఓటరు పేరు రెండు ప్రాంతాల్లో నమోదై ఉంటే, ఎక్కడైతే తాము వద్దనుకున్న ఓటుకు సంబంధించిన రెండు ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకుని, అవసరమైన ఫారాలను త్వరగా సమర్పించాలని సూచించారు. ఆలస్యం వల్ల భవిష్యత్తులో ఓటరు జాబితాలో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు బాధ్యతగా స్పందించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ విజ్ఞప్తి చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com